తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
07 నవంబర్ 2025
సంపుటి 80
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## 12 రాష్ట్రాల్లో మహిళా పథకాలకు 1.68 లక్షల కోట్ల భారం

- మహిళల కోసం అమలు చేస్తున్న నగదు బదిలీ పథకాలతో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం
- మూడేళ్లలోనే 2 రాష్ట్రాల నుంచి 12 రాష్ట్రాలకు విస్తరించిన పథకాలు
- ప్రస్తుత బడ్జెట్‌లో ఈ పథకాల కోసం రూ.1.68 లక్షల కోట్ల కేటాయింపు
- ఈ పథకాలు అమలు చేస్తున్న 6 రాష్ట్రాల్లో రెవెన్యూ లోటు నమోదు
- ఆదాయ మిగులు రాష్ట్రాలు సైతం లోటులోకి వెళ్తున్నాయని అధ్యయనంలో వెల్లడి
- పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ నివేదికలో కీలక అంశాల ప్రస్తావన

తరంగాలు, డెస్క్, నవంబర్ 06 : మహిళలను లక్ష్యంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నగదు బదిలీ పథకాలు (యూసీటీ) వాటి ఆర్థిక వ్యవస్థలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. ఈ పథకాల వల్ల మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాలు సైతం రెవెన్యూ లోటులోకి జారిపోతున్నాయని 'పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్' అనే సంస్థ తన నివేదికలో హెచ్చరించింది.కేవలం మూడేళ్ల క్రితం రెండు రాష్ట్రాలకే పరిమితమైన ఇలాంటి పథకాలు, ఇప్పుడు దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలకు విస్తరించాయని ఈ నివేదిక పేర్కొంది. ఈ 12 రాష్ట్రాలు తమ ప్రస్తుత బడ్జెట్‌లో ఈ పథకాల అమలు కోసం ఏకంగా రూ.1.68 లక్షల కోట్లు (1.68 ట్రిలియన్లు) వెచ్చిస్తున్నాయని తెలిపింది. ఇది రాష్ట్రాల ఖజానాపై మోయలేని ...



## నిర్లక్ష్యం వద్దు

- ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం లేకుండా కలిసికట్టుగా పని చేయాలని సూచన
- మంత్రులందరికీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి
- ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని సూచన

☞2

## డ్రగ్, గన్ కల్చర్‌కు కేటీఆరే మూలం
### - మంత్రి తుమ్మల విమర్శలు

- రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధి ఆగలేదన్న తుమ్మల
- పారిశ్రామికవేత్తలు వెళ్లిపోతున్నారన్నది అవాస్తవమని వ్యాఖ్య
- బీఆర్ఎస్ నేతలు మారాలని హితవు



మిగతా 2 లో..

## అసెంబ్లీకి రాని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి ఎలా వస్తారు..? - కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

- కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగిందన్న మంత్రి
- కాంగ్రెస్ అంకురార్పణ చేసినందు వల్లే లక్షలాది మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పని చేస్తున్నారని వ్యాఖ్య
- కేటీఆర్ సెంటిమెంట్‌ను నమ్మి మోసపోతే ఇబ్బంది పడతారని ప్రజలకు హెచ్చరిక



తరంగాలు, డెస్క్, నవంబర్ 06 : గత రెండేళ్లుగా అసెంబ్లీకే రాని కేసీఆర్ రాబోయే మూడేళ్ల తర్వాత అధికారంలోకి ఎలా వస్తారని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా ప్రచారంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ నగర అభివృద్ధి జరిగిందని స్పష్టం చేశారు. ఈరోజు లక్షలాది మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఇక్కడ పని చేస్తున్నారంటే అందుకు పునాది వేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డును ....

2



## బండి సంజయ్ సభకు అనుమతి రద్దు..

- బోరబండలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సభకు అనుమతి రద్దు
- కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడి వల్లే పోలీసులు వెనక్కి తగ్గారని బీజేపీ ఆరోపణ
- తొలుత అనుమతిచ్చి ఇప్పుడు రద్దు చేయడమేంటని నేతల ఆగ్రహం

తరంగాలు, డెస్క్, నవంబర్ 06 : హైదరాబాద్‌లోని బోరబండలో ఈరోజు జరగాల్సిన కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సభకు పోలీసులు అనుమతిని రద్దు చేశారు. తొలుత సభకు అంగీకారం తెలిపి, చివరి నిమిషంలో అనుమతి నిరాకరించడంపై బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామంతో బోరబండలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ విషయంపై బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి ధర్మారావు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి పోలీసులు ఈ నిర్ణయం ...

మిగతా 2 లో..

## జూబ్లీహిల్స్‌లో బలగాలని దించండి
### - ఈసీకి బీఆర్ఎస్ విజ్ఞప్తి

- రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని విజ్ఞప్తి
- హోంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉందని ఫిర్యాదులో పేర్కొన్న బీఆర్ఎస్
- పోలీసులు పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని వెల్లడి




తరంగాలు, డెస్క్, నవంబర్ 06 : కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు కలిసి అల్లర్లు సృష్టించి రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని సీఈసీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీలు ఫిర్యాదు చేశారు. తెలంగాణలో హోంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నందున, పోలీసులు ఎన్నికలలో పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని కూడా సీఈసీకి ఫిర్యాదు చేసింది. పోలింగ్ రోజున మజ్లిస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అధికార పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం ఓట్ల రిగ్గింగ్, దొంగ ఓట్లకు పాల్పడే అవకాశం ఉందని ఫిర్యాదులో ఆందోళన వ్యక్తం చేసింది. పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తక్షణమే కేంద్ర బలగాలను నియమించాలని కోరింది. ఎన్నికల ప్రచారం సమయం లో ముస్లింలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద బీఆర్ఎస్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసింది. శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, షకీల్, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను కలిశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వరంగల్‌లో సందడి చేసిన సినీ నటి శ్రీలీల

- ఓరుగల్లులోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరైన శ్రీలీల
- జ్యోతి ప్రజ్వలన చేసి వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన శ్రీలీల



తరంగాలు, డెస్క్, నవంబర్ 06 ప్రముఖ సినీ నటి శ్రీలీల తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ లో సందడి చేశారు. నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఒక షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి వస్త్ర దుకాణాన్ని ప్రారంభించారు. అనంతరం షాపింగ్ మాల్‌లో సరికొత్త డిజైన్‌లను ఆమె ఆవిష్కరించారు. శ్రీలీలను చూసేందు కు అధిక సంఖ్యలో సినీ అభిమానులు, ప్రజలు షాపింగ్ మాల్ వద్దకు తరలి వచ్చారు. అభిమానులు ఆమెతో సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపించారు. కొందరు అభిమానులతో ఆమె సెల్ఫీలు దిగి వారిని సంతోషపరిచారు.

## సినీ ఇండస్ట్రీకి మేలు చేసింది మేమే
### : మల్లు భట్టి విక్రమార్క

- హైదరాబాద్‌లో వరల్డ్ క్లాస్ ఫిలిం సిటీ ఏర్పాటుకు యోచన
- సినీ పరిశ్రమకు అండగా ఉంటామని భట్టి విక్రమార్క హామీ
- కాంగ్రెస్ హయాంలోనే సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందన్న భట్టి
- స్టూడియోల నిర్మాణానికి భూములు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని వెల్లడి
- 'మా' అసోసియేషన్ భవనానికి స్థలం కేటాయింపుపై హామీ
- జూబ్లీహిల్స్ ప్రచారంలో భాగంగా సినీ ప్రముఖులతో సమావేశం



2

## పాతబస్తీ మెట్రో రైలు నిర్మాణం
### వివరాలు సమర్పించాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

- పాతబస్తీ మెట్రో నిర్మాణం విషయంలో హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం
- మెట్రో నిర్మాణంపై హైకోర్టులో విచారణ
- పాతబస్తీలో అభివృద్ధిని అడ్డుకోవడానికే పిటిషన్ దాఖలు చేశారన్న ప్రభుత్వం
- నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని ఆదేశం

తరంగాలు, డెస్క్, నవంబర్ 06 పాతబస్తీ అభివృద్ధికి మెట్రో రైలు నిర్మాణం ఎంతో కీలకమని తెలంగాణ ప్రభుత్వం హైకోర్టుకు తెలియజేసింది. అయితే, నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. పాతబస్తీ మెట్రో నిర్మాణం విషయంలో దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై ఈరోజు హైకోర్టు విచారణ ....

2

## 12 రాష్ట్రాల్లో మహిళా పథకాలకు 1.68 లక్షల కోట్ల భారం

మొదటిపేజీ తరువాయి.. భారంగా మారుతోందని విశ్లేషించింది. ఈ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆరు రాష్ట్రాలు ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటును నమోదు చేశాయని పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ తన నివేదికలో స్పష్టం చేసింది. నగదు బదిలీ పథకాల విస్తృతి రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు పెను సవాల్‌గా మారిందనడానికి ఇదే బలమైన నిదర్శనమని వ్యాఖ్యానించింది. సంక్షేమం పేరుతో అమలు చేస్తున్న ఈ ఉచిత నగదు బదిలీ పథకాల వల్ల రాష్ట్రాల ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతింటోందని, భవిష్యత్తులో ఇది మరింత తీవ్రమైన పరిణామాలకు దారితీయవచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బండి సంజయ్ సభకు అనుమతి రద్దు.. బీజేపీ ఆగ్రహం



మొదటిపేజీ తరువాయి.. తీసుకున్నారని ఆయన ఆరోపించారు. ఒకసారి అనుమతి మంజూరు చేశాక, మళ్లీ రద్దు చేయడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. పోలీసుల తీరు ప్రజాస్వామ్య విరుద్ధంగా ఉందని మండిపడ్డారు. ఏదేమైనా, అనుకున్న ప్రకారం సాయంత్రం బోరబండలో సభ నిర్వహించి తీరుతామని ధర్మారావు స్పష్టం చేశారు. ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించి, బండి సంజయ్ సభకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు. సభకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులదేనని ఆయన గుర్తుచేశారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్





తరంగాలు, పటాన్చెరు: జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి మాగంటి సునీత తో కలిసి ప్రచారంలో పాల్గొన్న పటాన్చెరు బి ఆర్ ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్, ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఆయన తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ని భారీ మెజారిటీతో గెలిపించాలి" అని పిలుపునిచ్చారు. రైతుబంధు రైతు బీమా మిషన్ భగీరథ డబుల్ బెడ్రూమ్ ఆసరా పింఛన్లు ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమయ్యాయని ఆయన గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఒక్కటై మాగంటి సునీత ని గెలిపించడం ద్వారా అభివృద్ధి దిశగా బలమైన నిర్ణయం తీసుకుందాం. అని అన్నారు. ఈ ప్రచారంలో అల్లాపూర్ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిన్నారం వెంకటేష్ గౌడ్, రాజేష్ రామకృష్ణ , సందీప్ గోస్వామి, మహేష్, సన్నీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# నిర్లక్ష్యం వద్దు

మొదటిపేజీ తరువాయి.. తరంగాలు, డెస్క్, నవంబర్ 06 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో పార్టీ ముఖ్య నాయకులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మరియు అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓటింగ్‌కు మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొత్తం మంత్రులందరికీ బాధ్యతలు అప్పగించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇప్పటికే సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడపగడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కూడా గత నెల 31 నుంచి ఈ నెల 5వ తేదీ వరకు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో క్షేత్ర-స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహాలు, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్షించినట్లు సమాచారం.

## అసెంబ్లీకి రాని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి ఎలా వస్తారు..? - కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి.. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 7 వేల కోట్లకు అమ్మివేసిందని ఆయన ఆరోపించారు. కేటీఆర్ తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారని, స్వయంగా ఆయన సోదరి కవిత ఆరోపణలు చేస్తున్నారని, వాటికి కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మొదటిసారి అధికారంలోకి వచ్చి కాళేశ్వరం పేరుతో, రెండోసారి అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో ధరణి పేరుతో రాష్ట్రాన్ని దోచుకుందని ఆయన ఆరోపించారు. అధికారంలో ఉండగా దోచుకున్న సొమ్మును పంచుకునే విషయంలో విభేదాలు రావడం వల్లే ఆ కుటుంబంలో పంచాయతీ వచ్చిందని అన్నారు. వాటాల కోసం పోట్లాడుకుంటున్నారని విమర్శించారు. కేటీఆర్ సెంటిమెంట్ మాటలను నమ్మి మోసపోతే ప్రజలు ఇబ్బంది పడతారని హెచ్చరించారు. ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులంతా కలిసికట్టుగా ఇక్కడ అభివృద్ధి చేయాలని నిర్ణయించామని ఆయన అన్నారు.

## డ్రగ్, గన్ కల్చర్‌కు కేటీఆరే మూలం - మంత్రి తుమ్మల విమర్శలు

మొదటిపేజీ తరువాయి.. తరంగాలు, డెస్క్, నవంబర్ 06 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పెరిగిన డ్రగ్, గన్ కల్చర్‌కు కేటీఆరే మూలమంటూ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేస్తున్న 'బాకీ కార్డు' ప్రచారాన్ని తిప్పికొడుతూ, బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలు, రాష్ట్రంపై పెట్టిన లక్షల కోట్ల అప్పుల సంగతేంటని నిలదీశారు. ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం తుమ్మల మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత 20 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రేవంత్ రెడ్డి పాలన కారణంగా పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం విడిచి వెళ్లిపోతున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తుమ్మల తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తవమని, రోజూ ఎందరో పారిశ్రామికవేత్తలు కొత్త పెట్టుబడులతో తెలంగాణకు వస్తున్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఇటీవలి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను గుర్తుంచుకోవాలని తుమ్మల హితవు పలికారు. "పదేళ్ల బీఆర్ఎస్ పాలనను చూసిన ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారు. అలాంటి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు" అని ఆయన అన్నారు.

## పాతబస్తీ మెట్రో రైలు నిర్మాణం

### వివరాలు సమర్పించాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

మొదటిపేజీ తరువాయి.. చేపట్టింది. మెట్రో నిర్మాణాల వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటునా యని, పురావస్తు శాఖ అనుమతులు తీసుకోలేదని పిటిషన్ దాఖలైంది. చారిత్రక కట్టడాలకు సమీపంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని నిబంధనలు ఉన్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వం తరఫున ఏఏజీ ఇమ్రాన్ ఖాన్ వాదనలు వినిపించారు. పాతబస్తీ అభివృద్ధికి మెట్రో రైలు చాలా కీలకమని కోర్టుకు తెలిపారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు రెండో దశ మెట్రో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. పాతబస్తీలో అభివృద్ధిని అడ్డుకోవడానికే ఈ పిటిషన్ దాఖలు చేశారని ఆయన అన్నారు. ఇరువైపుల వాదనలను విన్న న్యాయస్థానం నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని ప్రభుత్వానికి సూచించింది. నిర్దేశిత చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది.

## సినీ ఇండస్ట్రీకి మేలు చేసింది మేమే - మల్లు భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి.. తరంగాలు, డెస్క్, నవంబర్ 06 : రాష్ట్రంలో ప్రపంచస్థాయి (వరల్డ్ క్లాస్) ఫిలిం సిటీని ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. నిన్న జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన తెలుగు ఫిలిం క్లబ్‌లో సినీ రంగ ప్రముఖులు, కార్మిక సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ సినీ పరిశ్రమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో గానీ, ఇప్పుడు తెలంగాణలో గానీ సినీ పరిశ్రమకు మేలు జరిగిందంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాల వల్లేనని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు చెన్నైలో ఉన్న తెలుగు సినీ పరిశ్రమను హైదరాబాద్‌కు తరలించడంలో, వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కీలక పాత్ర పోషించాయని ఆయన గుర్తుచేశారు. అన్నపూర్ణ, పద్మాలయ, రామానాయుడు వంటి ప్రముఖ స్టూడియోల నిర్మాణానికి ప్రభుత్వమే భూములు కేటాయించిందని వివరించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే, సీనియర్ నటుడు ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు సినీ కార్మికుల కోసం చిత్రపురి కాలనీని ఏర్పాటు చేశామని తెలిపారు. సినీ పరిశ్రమకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి హామీ ఇచ్చారు. "హైదరాబాద్ నగరం అన్ని భాషల వారిని ఆదరిస్తుంది. ఇక్కడ అంతర్జాతీయ విమానాశ్రయం, అద్భుతమైన వాతావరణం, తక్కువ ధరకే మానవ వనరులు అందుబాటులో ఉన్నాయి. సినీ పరిశ్రమ అభివృద్ధి చెందితే ఎంతో మందికి ఉపాధి లభిస్తుంది, తద్వారా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుంది," అని ఆయన పేర్కొన్నారు. మా అసోసియేషన్ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయింపు అంశంపై ఎఫ్‌డీసీ చైర్మన్‌తో మాట్లాడి, ప్రభుత్వ సహకారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మంచి చిత్రాలతో పాటు చిన్న సినిమాలు కూడా ప్రోత్సాహం అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిందే

- బీసీ రిజర్వేషన్లపై పోరాటాన్ని పల్లె పల్లెకు విస్తరిస్తాం
- హన్మకొండ అంబేద్కర్ విగ్రహం నందు బీసీ జేపీసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష
- బీసీ జేపీసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్




వరంగల్ ప్రతినిధి, నవంబర్ 6,తరంగాలు : జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం హన్మకొండలో అంబేద్కర్ జంక్షన్ దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జేఏసీ నాయకులు మౌన దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. జనాభాలో 10 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకొని, అన్ని రంగాలను శాశిస్తూ, బీసీలను అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలు మాత్రం అగ్రవర్ణ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగాను, ఓట్లు వేసే యంత్రాలుగాను మిగిలిపోతున్నారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడితే, మద్దతునిచ్చిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తూ, బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, లేకుంటే బీసీ ఉద్యమాన్ని పల్లే పల్లేకు విస్తరించి బిజెపికి తగిన గుణపాఠం చెప్తామన్నారు. దేశంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వచ్చిన తర్వాత రిజర్వేషన్లు లేని వర్గం అంటూ ఏదీ లేదన్నారు. దగాపడ్డ బీసీలు దండు కట్టే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళనున్నట్లు వేణుగోపాల్ గౌడ్ వెల్లడించారు. డిసెంబర్ మొదటి వారంలో బీసీల చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి చేపడతామని, జనవరి 4వ వారంలో లక్ష మందితో వేల వృత్తులు..కోట్ల గొంతులు అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ రోజు కార్యక్రమానికి లంబాడి హక్కుల పోరాట సమతి, ఎమ్మార్పీఎస్ మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ మహిళా నాయకురాలు తమ్మేలా శోభరాణి, మాదం పద్మజదేవి, తెల్ల సుగుణ, హైమావతి, కిషోర్ బీసీ జేఏసీ జిల్లా నాయకులు బచ్చు ఆనందం, దాడి రమేష్ యాదవ్, గొట్టే మహేందర్, డా. ఒడితల రాము, తంగళ్లపెల్లి రమేష్, పంజల మధు గౌడ్, జ్ఞానేశ్వర్, రజనీకాంత్, పొన్నం సంపత్, చాగంటి రమేష్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా

జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 06, (తరంగాలు) : మండలంలోని టీ. బి .తండా గ్రామంలోని రైతు దర్కీయ యొక్క వరి పంట పొలం అధిక వర్షాల వలన నష్టం జరిగిన పొలాన్ని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా క్షేత్రస్థాయిలో సందర్శించిచడం జరిగింది. నష్ట తీవ్రతను పరిశీలించి రైతుల తో మాట్లాడడం జరిగింది. పంట నష్ట నమోదు గురించి డిఏం, ఏఓ, ఏఈఓ లను త్వరగా యాప్ లో అప్లోడ్ చేయమని చెప్పడం జరిగింది. తర్వాత సాగరం గ్రామంలోని చెరువు నిండి అధిక వర్షాల వలన వరి పంట పొలాలూ ఇసుక మేటలు వేసిన పొలాలను క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. సాగరం గ్రామ రైతులతో కూడా మాట్లాడి నష్ట పోయిన పంటల నమోదు పూర్తి చేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు. డి ఏ ఓ అంబికా సోనీ ఆర్ డి ఓ వెంకన్న, తహశీల్దార్ శ్రాజేష్,ఏ ఓ చంద్రన్ కుమార్,ఏ ఈ ఓ తమ్మడపల్లి(జి) క్లస్టర్ రవి,ఏ ఈ ఓ జఫర్గడ్ క్లస్టర్ శిరీష, సాగరం, టీ.బి.తండా గ్రామాల రైతులు పాల్గొన్నారు.





# సుభాష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య

- కైలాస వాసుని దర్శనం కు పోటెత్తిన భక్తులు
- ఆలయ ప్రాంగణంలో హర హర మహాదేవ శంభో శంకర అంటు భక్తుల నామస్మరణ
- కార్తీక దీపం వెలిగించి మొక్కులు తీర్చుకున్న మహిళా భక్తులు



జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 06,(తరంగాలు) : మాజీ ఉప ముఖ్యమంత్రి స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జఫర్గడ్ మండలం సూరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడాల సుభాష్ అనారోగ్యంతో మరణించినందున మామిడాల సుభాష్ పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.వారి తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల బాబు సేవదళ్ జిల్లా కార్యదర్శి మామిడాల సోమనారాయణ సూరారం మాజీ సర్పంచ్ వెన్నుపూస యాకయ్య అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిదులు , ముఖ్య నాయకులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 0 6, తరంగాలు : నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ట్రస్మా ఆధ్వర్యంలో గురువారం కేసముద్రం మున్సిపాలిటీ సెయింట్ జాన్స్ హై స్కూల్ లో మండల కేంద్రం నుండి వచ్చిన ఏడు స్కూళ్ల నుండి హాజరైన టీం లకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించినట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షులు చిర్రా యాకాంతం గౌడ్ తెలిపారు. ఈ క్రీడలకు ముఖ్యఅతిథిగా మండల శాఖ విద్యాధికారి కాలేరు యాదగిరి హాజరై ప్రారంభించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను (టీమ్)లను జిల్లా స్థాయికి పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ఈనెల 8,9 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జోన్ అధ్యక్షులు జోగుడాంగయ్య, ట్రస్మా బాధ్యులు గంజి వీరేందర్ రెడ్డి, చిన్నాల కట్టయ్య, శ్రవణ్ రెడ్డి,పి ఈటీ లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి

**ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి**




కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్ 06, తరంగాలు : అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాలో గురువారం ఆయన మాట్లాడుతూ నిరుపేదలు సంవత్సరాల తరబడి అద్దెలు చెల్లిస్తూ నివాసం ఉంటున్నారని తెలిపారు. అలాంటివారికి ఇందిరమ్మ ఇల్లు రాక ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇందిరమ్మ పథకం కోసం తొలుత గ్రామసభల్లో లబ్ధిదారులను ఎంపిక చేశారని, అయితే వారిని పక్కన పెట్టి ఇందిరమ్మ కమిటీ సూచించిన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు ఆరోపించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు దక్కలేదని తెలిపారు. అర్హులను పక్కన పెట్టి ఇందిరమ్మ కమిటీల సభ్యులకు అనుకూలంగా ఉన్న వారిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి, గ్రామసభల్లో తీర్మానం ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్, బానోత్ సుగుణ, బుర్ర శ్రీదేవి, వాంకుడోత్ లక్ష్మి, దరంసోత్ సునీత, దరంసోత్ మున్ని, బానోత్ సుధాకర్, గుగులోత్ చక్రి, బానోత్ శంకర్, వాంకుడోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

**- సిఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి కిరణ్, ఎస్ఐ కరుణాకర్**

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,నవంబర్. 06,తరంగాలు: మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు సైబర్,100 సందర్భంగా కేసముద్రం స్టేషన్ పరిధిలోని కల్వల మోడల్ స్కూల్లో ఇంటర్ విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పార్ట్ టైం జాబ్ మోసము,నకిలీ ట్రేడింగ్ ప్లాట్ఫాం మోసములు ఇతర ఆన్లైన్ లో జరుగు మోసాలు, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ పి.సత్యనారాయణ,స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్, రెండవ ఎస్సై నరేష్, ఇనుగుర్తి ఎస్సై కరుణాకర్,బ్లూ కోర్ట్ సిబ్బంది రజిత, రాజేందర్, రాంజీ, ఉపాధ్యాయులు రమేష్,సోమయ్య, నర్సయ్య,కృష్ణ నాయక్, స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు,అధ్యాపక బృందం,పాల్గొన్నారు.




# భగవాన్ బిర్సా ముండా గిరిజన వీరుడు, జయంతి ఘనంగా నిర్వహించాలి

**- కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ మహేష్ ఠాకూర్,**



మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 06, తరంగాలు : బిర్సా ముండా జయంతి ఉత్సవాల నిర్వహణపై, న్యూఢిల్లీ శాస్త్రి భవన్ నుండి, దేశంలోని అన్ని రాష్ట్రాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్రం నుండి ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్, మహబూబాబాద్ జిల్లా ఎన్ఐసి విసీ హాల్ నుండి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్, తో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ సెక్రెటరీ మహేష్ ఠాగూర్ మాట్లాడుతూ,భగవాన్ బిర్సా ముండా భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రాముఖ్యమైన గిరిజన నాయకుడు. ఆయన జననం 15 నవంబర్ 1875న ఉలిహాట్టు గ్రామం, రాంచీ జిల్లా (ప్రస్తుత జారCండ్)లో జరిగింది. ముండా తెగకు చెందిన ఆయన తన చిన్న వయస్సులోనే గిరిజన ప్రజల బాధలను, ఆంగ్లేయుల అణచివేతను గమనించాడు.ముఖ్యమైన అంశాలు:గిరిజన హక్కుల కోసం పోరాటం:బిర్సా ముండా గిరిజనుల భూములు జమిందార్ల చేతికి పోవకుండా, ఆంగ్లేయుల భూమి విధానాలకు వ్యతిరేకంగాపోరాడాడు.ఉలుగులాన్ మహా తిరుగుబాటుఆయన నేతృత్వంలో 1899%-%1900 సంవత్సర్లాలలో జరిగిన ఉలుగులాన్ తిరుగుబాటు జారCండ్ ప్రాంతంలో గిరిజనుల స్వాతంత్ర్య చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచింది.మత, సామాజిక సంస్కరణలు:బిర్సా ముండా గిరిజన సమాజంలో సామాజిక దురాచారాలు.మూఢనమ్మకాలను నిర్మూలించి,బిర్సైత్ అనే ఆధ్యాత్మిక ఉద్యమాన్ని ప్రారంభించాడు.ఆయన ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి, స్వీయ గౌరవం, ఆత్మవిశ్వాసం పెంపొందించాడు.జీవితాంతం త్యాగం బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను అరెస్ట్ చేసి, 9 జూన్ 1900న రాంచీ జైలులో ఆయన మరణించాడు. ఆయన వయసు కేవలం 25 సంవత్సరాలు మాత్రమే.వారసత్వం భగవాన్ బిర్సా ముండా గిరిజనుల హక్కులు, స్వాభిమానం కోసం చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తుంది. భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం



నవంబర్ 15న జనజాతి గౌరవ దివస్" (ట్రైబల్ ప్రైడ్ డే)గా జరుపుకుంటుంది.ఆయన పేరు మీద బిర్సా ఇన్స్టిట్యూట్, బిర్సా జూ, బిర్సా ముండా ఎయిర్పోర్ట్ వంటి అనేక సంస్థలు ఉన్నాయి.భగవాన్ బిర్సా ముండా, గిరిజనుల గర్వకారణం, భారత మట్టిలో నాటిన స్వాతంత్ర్య జ్యోతి.అన్ని విద్యాసంస్థల్లో బిర్సా ముండా వేడుకలు నవంబర్ 1 నుండి నవంబర్ 15 వరకు నిర్వహించవలసి ఉంటుంది. ఈ కాలంలో యోగ, క్రీడలు, ప్రార్థన, సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీ, వ్యాసరచన పోటీ వంటి కార్యక్రమాలను ప్రతిరోజూ ఒక్కటి చొప్పున నిర్వహించాలి.ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల ఫోటోలు తీసి గ్రూప్లో పంపించండి. ఆ ఫోటోలను కమిషనర్ బిర్సా ముండా ఆదిప్రసారన్ పోర్టల్లో అప్లోడ్ చేయబడతాయి.ప్రతి సంస్థ ఒక ఫ్లెక్సీ బ్యానర్ తయారు చేసి, దాని ఫోటోను కూడా గ్రూప్లో పోస్ట్ చేయాలన్నారు. జయంతి వేడుకల సందర్భంగా క్రింది కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.గిరిజన మహోత్సవం నృత్య పోటీ, వ్యాసరచన పోటీ స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి,ఆరోగ్య శిబిరం క్విజ్ పోటీ, వృక్షారోపణ కార్యక్రమం,గాన పోటీ ప్రతి సంస్థ ప్రతిరోజు ఒక కార్యక్రమానికి సంబంధించిన ఫోటోను పంపవలెను.ఇవి, కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ, హైదరాబాద్ సి టి డబ్ల్యూ నుండి వచ్చిన సూచనలు, ప్రభుత్వ నిబంధనల మేరకు షెడ్యూలు ప్రకారం జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోసంబంధిత అధికారులకు సూచించారు.

# కాట్రపల్లి క్వారీ యజమాన్యం ఆధ్వర్యంలో రోడ్డుపై గుంతలు పూడ్చివేత




కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,నవంబర్. 06,తరంగాలు : గురువారం కేసముద్రం మండలంలో కాట్రపల్లి గ్రామంలో అర్పణ పెళ్లి నుండి కాట్రపల్లికి రోడ్డు మార్గం గత వర్షాల వల్ల పూర్తిగా గుంతల మయం అయిపోయింది. దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడడం రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించడం జరిగింది. తాత్కాలికంగా గుంటలు పూడ్చుడానికి స్థానిక క్వారీ యా-జమాన్య, రామస్వామి సహకారంతో గుంటలు పూడ్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్ సార్, కారోబార్ బాల్య, జల్లె మహేష్, వంశీ, ప్రశాంత్, గుండెపాక మాణిక్యం, మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల రహమత్ నగర్ డివిజన్ సమన్వయకర్తగా గుండెపాక ప్రభాకర్



మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్ 06, తరంగాలు : టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర నాయకుడు గుండెపాక ప్రభాకర్ ను రహమత్ నగర్ డివిజన్ సమన్వయ కర్తగా నియమిస్తూ ఎస్ సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గుండెపాక ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, అన్నారు.

# సైబర్,జాగృత దివాస్ అవగాహన సదస్సు



జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 6, తరంగాలు సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధి, మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో సైబర్ జాగ్రుకా దివాస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామారావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రమౌళిని పరామర్శించిన చల్లా..



పరకాల నవంబర్ 06 తరంగాలు : పరకాల మండలం పోచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గడ్డం చంద్రమౌళి ఇటీవలే రోడ్డుప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలను మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల రక్షా భవన్ లో జువనైల్ జస్టిస్ బోర్డ్ ఏర్పాటు

- ఈనెల 15న జరిగే స్పెషల్ లోక్ అదాలత్ నిర్వాహణ పై సమీక్ష

మహబూబాబాద్,ప్రతినిధి, నవంబర్. 06, తరంగాలు : మహబూబాబాద్ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన జువనైల్ జస్టిస్ బోర్డ్ ప్రతి గురువారం బాల రక్ష భవన్లో విధులనునిర్వహించనున్నదని ఈ బోర్డు కు మహబూబాబాద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణ తేజ్ ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ గా ప్రతి గురువారం విధులు నిర్వహించను న్నారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. గురువారం న్యాయమూర్తి కోర్టు సమావేశ మందిరంలో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాలలు నేరం చేసినట్లయితే వారిని నేరస్తులుగా కాకుండా చట్టంతో ఘర్షణ పడిన వారుగా గుర్తించి వారిని సాధారణ న్యాయస్థానాలలో కాకుండా జువనైల్ జస్టిస్ బోర్డు ద్వారా విచారిస్తారని అన్నారు. ఇటువంటి బాలురకు ఉచిత న్యాయ సహాయం అందించడానికి జువనైల్ జస్టిస్ బోర్డు వద్దే ఐదుగురు న్యాయవాదులతో కూడిన న్యాయ సహాయ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. నవంబర్ 15న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించాలని న్యాయమూర్తి పోలీసులకు పిలుపునిచ్చారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని షాకెల్లి పోలీసు అధికారులతో ప్రత్యేక లోక్ అదాలత్ పరిష్కార ప్రక్రియను సమీక్షించారు.నవంబర్ 15న జరిగే లోక్ అదాలత్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందు కు చర్యలు తీసుకోవాలని అధికారులను అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, మహబూబాబాద్ తొర్రూర్ సబ్ డివిజన్ పోలీసు అధికారులు తిరుపతిరావు, కృష్ణ కిషోర్, జిల్లా న్యాయస్థానం పరిపాలనాధికారి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.





# శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

- పోలీసులు తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి
- మున్సిపల్ కమిషనర్ స్పందించి నూతన శిలాఫలకాన్ని నిర్మించాలి

పరకాల నవంబర్ 06 తరంగాలు పరకాల పట్టణంలోని పాడి జైపాల్ ఇంటి నుండి చలివాగ్ వరకు సిసి రోడ్ గత ప్రభుత్వం నిర్మించిన శిలాఫలన్ని గురువారం రోజున గుర్తు తెలియని వ్యక్తులు బిఆర్ఎస్ పార్టీ శిలాఫలకాన్ని బిఆర్ఎస్ పార్టీ ఫౌండేషన్ స్టోన్ ఫ్లాగ్ దారుణంగా కూల్చివేసిన సంఘటన చోటుచేసుకుంది. పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. పార్టీ శిలాఫలకం ప్రజల సహకారంతో, అభివృద్ధి కార్యక్రమాల గుర్తుగా నెలకొల్పబడింది. దీనిని ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధం. ఈ ఘటన వెనుక ఉ న్న వ్యక్తులను పోలీసులు తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

బిఆర్ఎస్ నాయకులు తెలిపారు: ఇది కేవలం ఒక రాతి శిలాఫలకం కాదు, ఇది మా పార్టీ అభివృద్ధి దృక్పథానికి చిహ్నం. ఇలాంటి విధ్వంసక చర్యలను మేము సహించము. ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు చేసీ. పార్టీ తరపున నాయకులు శాంతి భద్రతలు కాపాడాలని ప్రజలను కోరుతున్నారు. మరియు పరకాల మున్సిపల్ కమిషనర్ స్పందించి నూతన శిలాఫలకాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు





# సిసిఐ భారతీయ పత్తి సంస్థ నిబంధనల్లో మార్పులు చేయాలి..

- ఎల్ 1బీ ఎల్ 2బీ ఎల్ 3 నూతన విధానాల ద్వారా రైతులు అయోమయానికి గురవుతున్నారు
- గతంలో మాదిరిగానే ఎకరానికి 12 క్వింటాల్ పరిమితిని చేయాలి.
- నష్టపోయినటువంటి రైతులకు అండగా కేంద్రం తేమ శాతాన్ని 8 నుంచి 12 శాతం పరిమితిని 18 నుంచి 20శాతం కి పెంచాలి.
- ఏఎంసీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఫోరం చందుపట్ల రాజిరెడ్డి



పరకాల, నవంబర్ 06 తరంగాలు: సిసిఐ భారతీయ పత్తి సంస్థ నిబంధనల వల్ల పత్తి రైతులకు అన్యాయం జరుగుతుందని, వెంటనే కేంద్ర ప్రభుత్వం సిసిఐ భారతీయ పత్తి సంస్థ నిబంధనలో మార్పులు చేయాలనిఏఎంసీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఫోరం చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో కురిసిన అకాల వర్షాల వల్ల తేమశాతం అధికంగా 18 నుండి 20 వరకు వస్తుంది అకాల వర్షాల వల్ల ఇప్పటికే నష్టపోయినటువంటి రైతులకు అండగా కేంద్రం తేమ శాతాన్ని 8 నుంచి 12 శాతం పరిమితిని 18 నుంచి 20శాతం కి పెంచాలి. ఒక ఎకరాకి 7 క్వింటాల్ పరిమితిని పెంచి గతంలో మాదిరిగానే ఎకరానికి 12 క్వింటాల్ పరిమితిని చేయాలి. కొత్తగా వచ్చిన స్లాట్ విధానాన్ని రద్దు చేయాలి. సిసిఐ నిబంధనల కారణంగా ఎల్ 1బీ ఎల్ 2బీ ఎల్ 3 నూతన విధానాల ద్వారా రైతులు అయోమయానికి గురవుతున్నారు రైతులకు రవాణా ఖర్చులు పెరుగుతున్నాయి సత్వరమే ఈ పద్ధతిని నిలిపివేయాలి.

# భారీగా నష్టపోయాం

తరంగాలు, బాన్సువాడ : ఈ ఖరీఫ్ సీజన్లో పంట చేతికి రాగానే వర్షం భారీగా పడడంతో పంట నష్టపోవడం జరిగింది, వర్షానికి పంటలు వర్షపు నీటిలో మునిగినప్పుడు కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులు ఏ అధికారులు కూడా వచ్చి తమ గోడును వినలేదని నష్టపరిహారం ఇప్పటికి ఇవ్వలేదని ఆ ఆలోచన కూడా ఇప్పటికీ లేకపోవడం దారుణం అని రైతులు అంటున్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో పంటలు పండిస్తే వర్షం వల్ల సగం దిగబడి తగ్గిపోయిందని భారీగా నష్టపోవడం జరిగిందని పంటలు వర్షపు నీటిలో మునిగి రైతులకు అప్పులు పాలై వడ్డీ చెల్లించని పరిస్థితిలో ఆత్మహత్యల పరిస్థితులు మిగిలే అని రైతులు అంటున్నారు. దేశానికి వెన్నె ముక్క రైతులు అని చెబుతున్నారు తప్ప పాలకులు అధికారులు మా గోడును పట్టించుకునేవారు కరువయ్యారని రైతులు అంటున్నారు. పండించిన ధాన్యం విక్రయించడానికి రోడ్డుపై ఆరబోశామని పట్టాలు ఇవ్వలేదని లారీలకు పైసలు మేమే ఇచ్చామని పట్టాలు ఇవ్వకపోవడంతో కిరాయికి పట్టాలు తెచ్చుకున్నామని వర్షంతో తడుస్తుంది ధాన్యం తడవకుండా పైన కప్పడం కోసం పట్టాలి ఇవ్వమంటే ఇవ్వలేదని దీంతో ధాన్యం తరిసి ముద్దయిందని ధాన్యం మొలకెత్తిందని ఎండిన ధాన్యం విక్రయించడానికి పోతే అనేక కష్టాలు అధికారులు పెట్టడం చాలా బాధగా ఉందని రైతులు తమ గోడును వివరిస్తున్నారు. కౌలు రైతుల పరిస్థితి లక్షల్లో కవులు చెల్లించని పరిస్థితిలో ఒకవైపు అప్పు కవులు డబ్బులు చెల్లించలేని పరిస్థితిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కౌలు రైతులు అంటున్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్ర బాగాన నిలపాలి

## - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్

మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్.06,తరంగాలు : జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన నిలపాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశమందిరం లో వైద్యాధికారులు, నర్సింగ్ ఆఫీసర్స్, సూపర్ వైజర్ సిబ్బంధి తో మాత శిశు సంరక్షణ, క్షయ వ్యాధి నియంత్రణ పైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో సాదారణ ప్రసవాలా పై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి సాదారణ ప్రసవం వల్ల కలిగే లాభాల పైన అవగాహన కలిపించాలని, ఇందుకొరకై జిల్లాలో బయ్యారం, కొత్తగూడ, గూడూర్, డోర్నకల్, తొర్రూర్, దంతాలపల్లి, నెల్లికుదురు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాదారణ ప్రసవాల ప్రోత్సాహక' కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంధి పైన తెల్పిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గర్భిణీలను తరలించి ప్రసవాలను చేయించాలని, గర్భిణి ల ప్రసవ%శీ% కోసం అంచనా వేసిన తేదీ పట్టికలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సిబ్బంది వద్ద వుండాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంధితో ఈ నెలలో ఎన్ని సాదారణ ప్రసవాలను చేయిస్తారని అడుగుతూ ఒక వేళ చేయని ఎడల చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. అనంతరం క్షయవ్యాధి నియంత్రణ పై జరిగిన సమీక్షా సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో విధిగా తెమడ పరీక్షలు నిర్వహించి, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స ను అందించాలని తెలిపారు. క్షయ వ్యాధిని (టీబీ) అంతమొందించేందుకు క్షయ రహిత సమాజమే లక్ష్యంగా భారత ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించిందని 2030 నాటికి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్య క్రమం ద్వారా





ఈ వ్యాధి నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపడుతుందని. ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు టీబీ రోగులకు పోష కాహారానికి ఆర్థిక సాయం అందించనున్నారని, జిల్లాలో టీబీ రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగు తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ క్షేత్ర స్థాయి సిబ్బంధి క్షయ నివారణలో పాలు పంచుకోవాలని అన్నారు. ఈ సమావేశములో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డాక్టర్లు విజయకుమార్, శ్రవణ్ కుమార్, ప్రత్యూష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు, రాజు, గీత, పురుషోత్తమ్, శారద, రామకృష్ణ, స్వామి, ఎన్‌హెచ్ఎం డిపిఓ నీలోహన, టిబి ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, నర్సింగ్ ఆఫీసర్స్, సూపర్ వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిపాల్ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి..



పరకాల నవంబర్ 06 తరంగాలు : పరకాల మండలం పోచారం గ్రామంలో ఇటీవలే పిడుగుపాటుతో మృతిచెందిన కూస(గోనె) మహిపాల్ కుటుంబాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మహిపాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘటన వివరాలు కుటుంబసభ్యులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. పిడుగు పాటుతో మృతిచెందిన మహిపాల్ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే తక్షణ సహాయాన్ని వెంటనే అందేలా చూడాలన్నారు. మృతుడి కుటుంబానికి అన్నివిధాల ఆదుకుంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆర్డిఓ వెంకన్న నాయక్ మండల అధికారులతో సమీక్ష సమావేశం



జఫర్‌గడ్ ప్రతినిధి, నవంబర్ 6,(తరంగాలు): మండలంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, జి పి ఓ, గ్రామ పంచాయితీ కార్యదర్శి లతో సాదాబైనమా ,భూ -భారతి ,ఎలక్షన్ ముఖ్యమైన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేష్ రెడ్డి, ఆర్ఐ బలరామస్వామి, ఎఆర్ఐ దేవేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం

- పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- అంగరంగ వైభవంగా నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

గురువారం రోజున పరకాల మండలం నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అంతకుముందు డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని నాగారం గ్రామంలో ప్రథమంగా ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వ పాలకులు స్కీం లు, స్కామ్ లతో వెలకోట్లు





సంపాదించారని ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ ఐదు వందల బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని తెలిపారు.

# సభ్యత్వాలతో జిల్లా వ్యాప్తంగా యాదవ సంఘాన్ని బలోపేతం చేస్తాం జిల్లా అధ్యక్షులు మల్లేష్ యాదవ్



తరంగాలు 6 నవంబర్, గొల్లపల్లి ధర్మపురి (ఆర్ సి) : యాదవ సంఘం గ్రామాలు పట్టణాలలో సభ్యత్వాలు చేసి యాదవ సంఘాన్ని జగిత్యాల జిల్లాలో బలంగా తయారు చేస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామము లో యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు మోతుకు మహేష్ యాదవ్ జంగా జలందర్ యాదవ్ ఎక్కల్ దేవి లక్ష్మన్ యాదవ్ లాలీ చావుల రాంచరణ్ యాదవ్ లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం సమస్యల పరిష్కారం న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు. అనంతరం రాపల్లి గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 39 మంది సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ఈ కార్యక్రమంలో రాపల్లి గ్రామ యాదవ సంఘ పెద్ద మనుషులు ఎక్కల్ దేవి భూమయ్య ఎక్కల్ దేవి కొమురయ్య పెరుగు గంగయ్య ఆధరవేణి గంగయ్య బొల్లి అంజయ్య పెరుగు మహేష్ ఎక్కల్ దేవి చంద్రయ్య పాల్గొన్నారు

# ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్)

## - పదవ తరగతి .. ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల రిజల్ట్ వచ్చాయి..

తరంగాలు, జోగులాంబ గద్వాల్ జిల్లా, ( ఇటిక్యాల ), నవంబర్ 6 : 2025 సెప్టెంబర్ నెలలో ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్ ), ద్వారా పదవ తరగతి , ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు విద్యార్థులు , సబ్జెక్టుల వారీగా వ్రాసిన వారి సబ్జెక్టులు రిజల్ట్ పాస్ అయిన జాబితా వివరాలు వచ్చాయని, జోగులాంబ గద్వాల్ జిల్లా, జిల్లా ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ సునీతమ్మ గురువారం తెలిపారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ( టాస్ )లో పదవ తరగతికి 214 మంది విద్యార్థులు పరీక్షలను, 74.77 శాతంతో వ్రాయగా, వీరిలో 160 మంది వరకు పాస్ అయ్యారు తెలిపారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ( టాస్ ) ఇంటర్మీడియట్ పరీక్షలకు166 మంది ఫీజు కట్టగా 65. 66 శాతంతో పరీక్షలు వ్రాయగా 109 మంది విద్యార్థులు పాస్ అయినట్లు జిల్లా ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ తెలిపారు. ఓపెన్ స్కూల్ లో పదవ తరగతిలో, ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ లో పాసైన విద్యార్థుల వారి మార్కుల జాబితాలు, మీసేవ కేంద్రాలలో, లేదా ఆన్ లైన్ల లో, తెలంగాణ రాష్ట్రం ఓపెన్ స్కూల్ సొసైటీ వెబ్ సైట్ ద్వారా, తాత్కాలిక మెమోలు మార్కుల జాబితాలు డౌన్లోడ్ చూసుకోవచ్చునని , జిల్లా ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ సునీతమ్మ తెలియ జేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అనుమతులు

- అభివృద్ధి పనుల పేరుతో అనుమతులు
- కానీ మొరం మాత్రం పక్కదోవ పడుతుంది
- రైస్ మిల్ల నిర్మాణంలో అదేవిధంగా వెంచర్ల నిర్మాణంలో తరలుతున్న మొరం





తరంగాలు, వర్ని : నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జాకోర గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం తహసిల్దార్ కార్యాలయం నుంచి అనుమతులు ఇచ్చారు, జాకర గ్రామంలోని గుట్ట ప్రాంతం నుంచి మొరం మాత్రం ఇంద్రమ్మ ఇండ్లకు బదులుగా రైస్మిల్ల నిర్మాణపరులో అదేవిధంగా వెంచర్ల నిర్మాణ పనులు భారీగా తరలు తుందని సమయం అయిదు తర్వాత కూడా అనగా రాత్రి కూడా భారీగా మొరం తరలు తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వర్ని తాసిల్దార్ కు వివరణ కోరగా ఇందిరమ్మ ఇండ్ల కోసం రెండు రోజులపాటు అనుమతులు ఇవ్వడం జరిగిందని సమాధానం ఇచ్చారు కానీ వెంచర్లు, రైస్మిల్ల నిర్మాణంతోపాటు ఇతర ప్రైవేట్ పనుల కోసం మొరం భారీగా తరులుతుండటం పట్ల ప్రజలు అసహన వ్యక్తం చేస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి.

# సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వం లో ప్రభుత్వం ముందడుగు వేసింది

## - మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

తరంగాలు (చొప్పదండి) (నవంబర్ 6) : మక్క రైతుల కష్టాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మరో సానుకూల నిర్ణయం తీసుకుందని చొప్పదండి ఏఎంసీ చైర్మన్ కొత్తూరు మహేష్ తెలిపారు. ఇప్పటివరకు ఎకరానికి 18 క్వింటాళ్ల వరకే మక్కలను కొనుగోలు చేస్తుండగా, ఇప్పుడు ప్రభుత్వం 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసేందుకు అనుమతి ఇచ్చిందని ఆయన చెప్పారు. రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మార్క్‌ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు పరిమితి పెంచినందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చైర్మన్ పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 125 కొనుగోలు కేంద్రాల ద్వారా 23,131 టన్నుల మక్కలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. మక్కల మార్కెట్ ధరలు పడిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి రూ.2400 కోట్ల వరకు వ్యయం చేస్తూ రైతులను ఆదుకుంటోందని తెలిపారు. కేంద్రం కొనుగోలు చేయకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల మద్దతుగా నిలబడిందని చైర్మన్ వివరించారు. రైతు చెమట వృథా కాకూడదు అన్న ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వం ముందడుగు వేసింది. ఇప్పుడు ఎకరానికి 25 క్వింటాళ్ల మక్కలను కొనుగోలు చేయడం వల్ల రైతులకు నిజమైన ఊరటనందుతుంది అని చైర్మన్ చెప్పారు. మొక్కల కొనుగోలు పరిమితి పెంచడానికి కృషిచేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి - కుందారం గణేష్ చారి





మేడ్చల్ మల్కాజిగిరి నవంబర్6, తరంగాలు : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ డిమాండ్ చేశారు. గురువారం సైనిక్ పు రి చౌరస్తాలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వము,అటు కేంద్ర ప్రభుత్వం స్పందించి రిజర్వేషన్ అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది బీసీలకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకు పోయి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఒప్పించి, రిజర్వేషన్ అమలుకు చిత్త శుద్ధితో కృషి చేయాలని కుందారం గణేష్ చారి కోరారు. ఈ కార్యక్రమం లో కేంద్రకమిటీ అధ్యక్షులు బాచుపల్లి రమేష్ చారి,తాటికొండ విక్రమ్ గౌడ్ సాగర్, భూపేష్ సాగర్, చర్లపల్లి మనోజ్ చారి, సంతోష్ సాగర్, తాటికొండ శ్రీనివాస్ చారి, ఇంద్రం రజిక, నరసింహ, వల్ల బోసు, నరసింహచారి, మనోజ్ చారి,యూసఫ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సంబంధించిన యుడైస్ వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయాలి

- జిల్లా విద్య అధికారితో .. ఇంటర్ నోడల్ అధికారితో.. ఎంఈఓ ల సమావేశంలో..
- జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశాలు..

తరంగాలు, జోగులాంబ గద్వాల్ జిల్లా, ( ఇటిక్యాల ), నవంబర్ 6 : ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్మీడియట్ కళాశాలలో, అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్న బాలురు బాలికలకు సంబంధించి, యుడైస్ వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయాలని జోగులాంబ గద్వాల్ జిల్లా, జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశం హాలులో, జిల్లా జడ్పీ సీఈవో, అదనపు బాధ్యతలు జాయింట్ కలెక్టర్ నర్సింగరావు, జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయ రాజు , మండలాల ఎంఈఓ లు, తదితర విద్య అధికారులతో సమీక్ష సమావేశం, జిల్లా కలెక్టర్ నిర్వహించి విద్యాభివృద్ధి గురించి మాట్లాడారు. జోగులాంబ గద్వాల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో , ఇంటర్మీడియట్ కళాశాలల చదివే బాలురు బాలికలకు సంబంధించి , తల్లిదండ్రులకు సంబంధించి, ఉపాధ్యాయుల వివరాలను, ఉపాధ్యాయులకు సంబంధించి తదితర పూర్తి వివరాలను, యుడైస్ లో వివరాలు, విద్యాశాఖకు సంబంధించిన యాప్ ద్వారా పూర్తి వివరాలు నమోదు చేయాలని, జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, జిల్లా విద్య అధికారిని, ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని, మండలాల విద్యాధికారులను ఆదేశించారు. ప్రతి మండలంకు సంబంధించి అన్ని రకాల పాఠశాలల వివరాలను, ప్రభుత్వం నుండి వస్తున్న నిధుల వివరాలను, ఈ డబ్ల్యు ఐ డి సి (ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ), ఇంజనీర్లు ప్రతి ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశించారు. జిల్లాలో ఏ ఏ మండలాలలో పాఠశాలలకు కంప్యూటర్లు ఉన్నాయి, ఎంతమంది విద్యార్థులు కంప్యూటర్లను నేర్చుకుంటున్నారు






తదితర వీటి వివరాలను, మండలాల వారిగా, జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి ద్వారా , ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయ రాజు ద్వారా , మండలాల విద్యాధికారుల ద్వారా, జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలురుకు, బాలికలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు వివరాలు, ఎడ్యుకేషన్ కు సంబంధించి ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాటికి సంబంధించి వీడియోలు, విద్యార్థులకు చూపించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ డబ్ల్యు ఐ డి సి, ఈ డి వెంకట్ రెడ్డి. సెక్టోరియల్ అధికారులు, మండలాల రెగ్యులర్ ఎంఈఓ లు, మండలాల అదనపు బాధ్యతలు ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 15వ తేదీన నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది..

### - కేసులకు సంబంధించి సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్ పి





తరంగాలు, జోగులాంబ గద్వాల్ జిల్లా, ( ఇటిక్యాల ), నవంబర్ 6 : జోగులాంబ గద్వాల్ జిల్లాలో,నవంబర్ 15 వ తేదీన లోక్ అదాలత్ కార్యక్రమం ఉంటుందని, లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉందని ,జిల్లాలోని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు తెలియజేస్తూ ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్ పి కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్ పి శంకర్, డి.ఎస్.పి మొగిలయ్య , గద్వాల్ సిఐ ,అలంపూర్ సి ఐ, శాంతినగర్ సిఐ , జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, డి సి ఆర్ బి ఎస్ ఐ లు, ఇతర పోలీస్ అధికారులతో, సిబ్బందితో కలసి, పోలీస్ స్టేషన్ల వారిగా కేసులకు సంబంధించి పెండింగ్ లో ఉంటున్న వాటి, తదితర వాటి వివరాలపై, జిల్లా ఎస్ పి సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో, ఒక్కొక్క పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులకు సంబంధించి వాటి వివరాలను, కేసులు ఎందుకు ఉన్నాయి తదితర సమాచారమును, సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్ పి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులకు సంబంధించి ఉన్నత అధికారులతో వివరాలు తెలుసుకొని, కేసులు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్ పి ఆదేశించారు. నవంబర్ 15వ తేదీన జరుగుతున్న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలోని పోలీస్ అధికారులను జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు కోరారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర విస్తృతోపన్యాసం

- శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శాశ్వత నిర్మాణాలు చేపడుతాం
- జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి నవంబర్, 6 తరంగాలు : విద్యార్థులు ఆలోచనాత్మక దృక్పథంతో చదివితే గణితం సులభమవుతుందని ఆలేర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్. జానయ్య అన్నారు. గురువారం మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "డిఫరెన్షియల్ ఈక్వేషన్స్" అనే అంశంపై విస్తృతోపన్యాసం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్. జానయ్య మాట్లాడుతూ.. విద్యార్థులలో సాంకేతిక అవగాహన పెంపొందించ డం లో ఇటువంటి ఉపన్యాసాలు ఎంతో దోహదం చేస్తాయ న్నారు. విద్యార్థులకు డిఫరెన్షియల్ సమీకరణాల ప్రాముఖ్యత, వాటి వినియోగాలు, శాస్త్ర సాంకేతిక రంగాలలో వాటి పాత్రను ఆయన స్పష్టంగా వివరించారు. గణితశాస్త్రం ప్రతి శాస్త్రానికి మూలాధారం. డిఫరెన్షియల్ ఈక్వేషన్స్ సైన్స్, ఇంజినీరింగ్, ఎకనామిక్స్ రంగాలలో విస్తృతంగా ఉపయోగ పడతాయని తెలిపారు. విద్యార్థులు ఆలోచనాత్మక దృక్పథంతో చదివితే గణితం చాలా ఈజీ అన్నారు. అనంతరం డాక్టర్ జానయ్యని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగాధిపతి డా. హరిత, గణిత అధ్యాపకురాలు ఆర్. సరిత, వైస్ ప్రిన్సిపాల్ డా. అడవిరాజు, అకడమిక్ కోఆర్డినేటర్ గుణాకర్ పాల్గొన్నారు.




## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయన్న ఆర్ఐ జయప్రకాష్ నారాయణ



తరంగాలు, పటాన్చెరు: ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే, నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని జిన్నారం రెవెన్యూ ఇన్స్పెక్టర్, జయప్రకాశ్ నారాయణ హెచ్చరించారు. తాసిల్దార్ ఆదేశాల మేరకు, గడ్డపోతారం మున్సిపాలిటీలోని, చెట్ల పోతారంలో నీ 67, సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో, ఓ వెంచర్ అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చేశారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన నిర్మాణాలు చేపట్టిన, ఎంతటి వారినైనా ఉపేక్షించే ది లేదని, అన్నారు అక్రమ నిర్మాణాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు.

## మూడు రోజుల శిక్షణ తరగతుల ప్రారంభం - ప్రిన్సిపాల్ ఎస్ చంద్రిక

తరంగాలు, (ఆర్మూర్ క్రైమ్ ప్రతినిధి) నవంబర్ 06: ఆర్మూర్ పట్టణ కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల ఆర్మూర్ నందు అక్టోబర్ మాసంలో మూడు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎస్. చంద్రిక హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొదటగా కెరియర్ గైడెన్స్ విభాగం అవగాహన సదస్సును ఉద్దేశిస్తూ హైదరాబాదుకు చెందిన సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ సంయుక్త ఆధ్వర్యంలో చిన్న పరిశ్రమలకు లోన్ ఏవిధంగా తీసుకోవాలని దాన్ని మార్కెటింగ్ నిర్వహణ అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే రెండవ అంశంగా మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్ మరియు ఇంటర్వ్యూ ప్రిపరేషన్ పై శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఫైనల్ ఇయర్ విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను కూడా జారీ చేయడం జరిగింది. మూడవ అంశముగా సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ ఇన్ అకాడమీ (ఆర్ ఐ ఏ) భౌతిక శాస్త్రం విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక సిద్ధాంతాలు సాంకేతిక పరిజ్ఞానం ప్రాక్టికల్ ప్రాజెక్టులపై పనిచేయడం ద్వారా నైపుణ్యాలను మెరుగు పరుచుకున్నట్లు తెలిపారు.



# రైతులకు తప్పని పరేషాన్లు



తరంగాలు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : దేశానికి వెన్నెముకైనా అన్నదాతకు కష్టాలు మాత్రం తప్పడం లేదు, పంట పండించినప్పటి నుంచి, ధాన్యం విక్రయించే అంతవరకు ఆయనకు పరేషాన్లు తప్పడం లేదు, ఈ ఖరీఫ్ సీజన్లో వర్షం భారీగా పడటంతో పంటలు తీవ్రంగా నష్టపోయి దిగుబడి సగం కు పైగా తగ్గిపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు ముఖ్యంగా కవులు రైతుల పరిస్థితి ఆగమగోచరంగా మారింది పెట్టిన పెట్టుబడి డబ్బులు రాక అప్పులు పాలై వడ్డీ తీర్చలేక మనస్థాపానికి గురై ఆత్మహత్యలు శ-రణుమంటున్నారు ఓవైపు రైతులు మరోవైపు కవులు రైతులు, వర్షం భారీగా రావడంతో నీట మునిగిన పంటలకు ఇప్పటివరకు పాలకులు, అధికారులు స్పందించిన దాఖలు లేవని నష్టపరారం ఇచ్చిన దాఖలు లేవని కనీసం పరిశీలించిన దాఖలు లేవని కనీసం రైతు కన్నీటి కష్టాలు వినేవారు లేరని రైతులు లబోదిబోమంటున్నారు. నూటికి వచ్చిన పంట హార్వెస్టింగ్ చేసినాక ధాన్యం ఆరబోయడానికి గోడాన్లు లేక రైతులు చేసేది ఏమీ లేక ప్రధాన రహదారుల ఇరుపక్కల ధాన్యం ఆరబోసిన్రు, వర్షం భారీగా వస్తుంది ధాన్యం తడిసిపోయింది అనేకమార్లు ధాన్యం తరిసిపోయింది, అయినా రైతులు ఎండబెట్టి వాటిని విక్రయించడానికి సిద్ధమయ్యారు, వర్షం వచ్చినప్పుడు వాటి పై కప్పు వేయడానికి పట్టాలు ఇవ్వమంటే ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం కాలయాపన చేయడం తో ధాన్యం తడిసిపోయిందని రైతులు అంటున్నారు,

**వెంటాడుతున్న తరుగు**

రైతులకు తరుగు మాత్రం వెంటాడుతుందని రైతులు ఆందోళన చేసిన వైనం కోటగిరి మండల కేంద్రంలో నెలకొంది, ఒక్కొక్క బస్తాకు కిలోన్నర చొప్పున తరువు తీయడం ఏమిటి ఒక కిలో 500 గ్రాములు తరుగు తీయడం ఏమిటని రైతులు పలుచోట్ల ఆందోళనలు చేసిన వైనం నెలకొంది

**తరువు అంతటా ఉందని చెప్పుకోస్తున్న కొంతమంది**

40 కిలోల బస్తా వెనుక కిలోన్నర తరువు రాష్ట్ర వ్యాప్తంగా ఉందని కొంతమంది చెప్పుకోవడం విశేషం, రైతులు ధాన్యం విక్రయించేటప్పుడు సొసైటీ వారు కొనుగోలు చేసే సమయంలో, నాణ్యత ప్రమాణాలు పాటించాలని చేన్ని పట్టాలని, క్వాలిటీ కంట్రోలర్ లేక ఏఈఓ లేక ఏవోల యొక్క సర్టిపై ఇస్తేనే ధాన్యం కొనుగోలు చేయాల్సిన నిబంధనలు ఉన్నాయని, అలా చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని, వాటిని పక్కన పెట్టి కిలోన్న రాష్ట్ర వ్యాప్తంగా తరుగు తీయడం అనవయతి అయిపోయిందని, దీనివల్ల రైతులకు ఎలాంటి లాస్ లేదని కొంతమంది చెప్పుకు రావడం విశేషం, కోటగిరి మండల కేంద్రంలో రైతులు తరుగు పేరిట ఆందోళన చేసినప్పుడు దీనిపై ఎంక్వైరీ కి వచ్చిన అధికారులు కూడా దీనినే పరిగణనకు తీసుకొని ఎంక్వయిరీ రిపోర్టు జిల్లా స్థాయి అధికారులకు అందజేసినట్టు సమాచారం. దీనిని అనగా ఈ అంశాన్ని కొంతమంది రాజకీయం చేస్తున్నారని కొంతమంది విమర్శలు చేసుకోవడం ప్రశ్నార్థకంగా మారింది.

**సొసైటీ తరుగు తర్వాత రైస్ మిల్లర్లు కూడా భారీగా తరుగు తీస్తున్నారు**

అసలే భారీగా వర్షం పడటం ధాన్యం తడిసి ముద్దవ్వడం దానిని అష్ట కష్టాలు పడి తేమశాతం వచ్చేంతవరకు ఎండబెట్టిన రైతులు, ఎండబెట్టడం కోసం తేమశాతం రావడం అనగా 17% మాయిశ్చరైజ్ రావడం కోసం రైతులు దినదినం కూలీలు పెట్టుకోవడం, పగలు రాత్రి అని తేడా లేకుండా రోడ్ల పక్కనే నిద్రించి అష్ట కష్టాలు పడ్డ రైతులకు తరుగు మరింత లాస్ చేసిందని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. సొసైటీ వారు కిలోన్నర తరుగు తీయడంతో పాటు అనగా 40 కిలోల బస్తాకు, ఇకనుంచి రైస్ మిల్లకు పోయిన తర్వాత రైస్ మిల్లర్లు తేమ శాతం లేదని ఏదో ఒక సాకు చెప్పి రెండు నుంచి మూడు ఆపై తరుగు తీస్తూ రైతులకు తీవ్రంగా మోసం చేస్తున్నారని అదేమిటని రైతులు ప్రశ్నిస్తే ధాన్యం తేమ లేదని అవసరం వస్తే ఇవ్వండి లేకపోతే వెనక్కి తీసుకోండి అంటూ బెదిరింపులు చేస్తున్నారని ఇష్టం వచ్చిన కాడ చెప్పుకోండి ఏమి చేసుకుంటారో చేసుకోండి అంటూ రైతులకు బెదిరింపులు చేస్తున్నారని రైతులు పరేషాన్, హైరానా అయితున్నట్టు రైతులు చెప్పుకోవడం కోస మెరుపు. బాన్సువాడ నియోజకవర్గం లోని ఓ మండలంలో సుమారు 30 వరకు రైస్ మిల్లు ఉన్నాయని అక్కడ రైస్ మిల్లు నిర్వాహకులు ఇష్టం వచ్చినట్టు రైతులకు బెదిరింపులు చేస్తున్నారని బయట విమర్శలు మాత్రం బాగా వినిపిస్తుంది. అంతేకాకుండా ఈ రైస్ మిల్ నిర్మహకులు ఇతర మండలంలోని రైస్మిల్ల నిర్వాహకులకు అలాట్మెంట్ ప్రభుత్వం నుంచి వస్తే ఆ అలాట్మెంట్ వారికి దక్కనీయకుండా సొసైటీ ఇన్చార్జిలతో ఇతర అధికారతో కమిట్మెంట్ అయి డబ్బులు ఆశ చూపించి వారి అలాట్మెంట్ కూడా వేరే తీసుకుంటూ వారు ఆడిందే ఆట పాడిందే పాటగా ముందుకు సాగుతూ బిజినెస్ మాత్రం భారీగా చేసుకుంటున్నారని విమర్శలు మాత్రం వినిపిస్తున్నాయి. ఇక ఇతర మండలంలోని రైతులకు అలాట్మెంట్ పూర్తిస్థాయిలో సొసైటీ ఇన్చార్జిలు కొంతమంది పైసలు లాలుచిలపడి ఇతర మండలాలకు అప్పజెప్పడం వల్ల అలాట్మెంట్ పూర్తిస్థాయిలో రాకపోవడంతో చేసేది ఏమీ లేక నిరాశ నిస్ప్రభాల మధ్య ఉన్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా కొన్నిచోట్ల సొసైటీ ఇన్చార్జిలు బడాబడా రైతులతో కమిట్మెంట్ అవుతూ వారి నుంచి పైసలు తీసుకొని మాయిశ-ృరైజ్ వచ్చిన రాకుండా వారి ధాన్యం ముందుగా కాటా చేసి రైస్మిలకు పంపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి అంతేకాకుండా చిన్న సన్న కారు రైతులకు తీవ్రంగా మోసం చేస్తూ వారి ధాన్యం కొనుగోలు చేయడంలో కాలయాపన నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు మాత్రం వినిపిస్తుంది. ఇలాంటి విషయాలపై జిల్లాస్థాయి అధికారులు దృష్టి పెట్టి రైతులకు న్యాయం చేసే దిశగా చూడాలని రైతులు కోరుతున్నారు.

# వాహనదారులకు బి.ఎన్.ఎస్ చట్టంపై అవగాహన

## - న్యాయవాది గటడి ఆనంద్ సూచనలు

తరంగాలు, (ఆర్మూర్ క్రైమ్ ప్రతినిధి)నవంబర్ 06: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో వాహనదారులకు బి.ఎన్.ఎస్ చట్టంపై అవగాహన కార్యక్రమంలో న్యాయవాది గటడి ఆనంద్ మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత చట్టం, 2023, గతంలో భారతీయ శిక్షాస్మృతి గా ఉండేదని, వాహనదారుల కోసం కొన్ని ముఖ్యమైన మార్పులు తీసుకువచ్చిందన్నారు. ఇందులో వాహనాలకు సంబంధించిన నేరాలను, జరిమానాలను కూడా చేర్చారని, ముఖ్యంగా, డ్రైవింగ్ సమ-యంలో మొబైల్ ఫోన్ వాడకం వంటి నిబంధనల ఉల్లంఘనలకు కఠినమైన శిక్షలు ఉన్నాయి. అలాగే, మోటారు వాహనాల చట్టం, 1988 ప్రకారం, తప్పనిసరిగా బీమాచేయించాలని సూచించారు.



**ముఖ్యమైన మార్పులు మరియు అవగాహన:** మోటారు వాహనాల చట్టం, 1988:ప్రతి వాహనం తప్పనిసరిగా బీమా కలిగి ఉ ఒడాలి. దీనిని బీమాతో పాటు మూడవ పక్ష(థర్డ్ పార్టీ) ప్రమాదాలకు వ్యతిరేకంగా రక్షణ పొందాలి.

మోటార్ వెహికిల్స్ చట్టం, 1988 సెక్షన్ 129 ప్రకారం ౧ప్రతి రైడర్ మరియు పిల్లియన్ రైడర్ (వెనుక కూర్చునే వ్యక్తి) తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. సెక్షన్ 194డి మేరకు ౧ హెల్మెట్ ధరించకుండా వాహనం నడపడం శిక్షార్హ నేరం. రూ. 1,000 వరకు జరిమానా..డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్: గరిష్ఠంగా 3 నెలల పాటు లైసెన్స్ రద్దు/సస్పెన్షన్ చేయబడవచ్చు.

సెక్షన్ 177 ప్రకారం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించబడతాయని, ఇవి నేరపూరిత చర్యలుగా పరిగణించబడతాయని వివరించారు. భారతీయ న్యాయ సంహిత 2023:ఇది గతంలో ఉన్న భారతీయ శిక్షాస్మృతి కి బదులుగా తీసుకురాబడిన కొత్త చట్టం. ఈ చట్టంలో, వాహనాలకు సంబంధించిన నేరాల కోసం కొత్త సెక్షన్లు చేర్చబడ్డాయి. చట్టానికి సంబంధించిన సెక్షన్లను ఈ ఏడాది జులై నుండి అమలులోకి వచ్చాయని పోలీస్ అధికారులు తెలిపారు.

నిర్లక్ష్యంగా లేదా అతి వేగంగా లేదా ప్రమాదకరంగా వాహనం నడపడం ఒక నేరంగా పరిగణించబడుతుంది. దానివల్ల మనుషుల ప్రాణాలకు ప్రమాదం కలిగే అవకాశం లేదా ఇతరులకు గాయాలు లేదా నష్టం కలిగే అవకాశం ఉంటే,అటువంటి వ్యక్తి నేరస్థుడిగా పరిగణించబడతాడు. అటువంటి నేరానికి ౧ఆరు నెలల వరకు జైలుశిక్ష, లేదా వెయ్యి రూపాయల వరకు జరిమానా, లేదా రెండూ కలిపి విధించవచని ఆయన తెలిపారు

వాహనదారుల కోసం అదనపు సూచనలు:రోడ్డు నిబంధనలు పాటించండి: ఎప్పుడూ స్టాప్ లైన్ల వెనుక ఆగడం, సిగ్నల్స్ పాటించడం వంటివి తప్పనిసరి.

మొబైల్ ఫోన్ వాడకం: వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్లు వాడటం నిషేధించబడింది. పత్రాలు: డ్రైవింగ్ లైసెన్స్, బీమా, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ వంటి అన్ని పత్రాలను ఎల్లప్పుడూ మీతో ఉంచుకోండి. జరిమానాలు:-నిబంధనలను ఉల్లంఘిస్తే, ఐపిసి సెక్షన్ 177 కింద జరిమానాలు విధించబడతాయాని తెలిపారు..

# ఎస్ ఆర్ ఎస్ పి కెనాలో గుర్తు తెలయని మృతదేహం



తరంగాలు, 6 నవంబర్ గొల్లపల్లి ధర్మపురి ఆర్ సి) : గొల్లపల్లి మండల్ బిబి రాజ్పల్లి గ్రామ శివారులో గల (ఎస్ ఆర్ ఎస్ పి) నీళ్ళ కెనాల్ లో గుర్తు తెలియని ఆడ మనిషి మృతదేహం కొట్టుకొని వచ్చినది చామన చాయ రంగు కలిగి వయసు అందాద 35-40 సంవత్సరాల వరకు ఉ ంటుంది. ఎత్తు సుమారు 5’. 3” కలదు.ఆమె ఎరుపు రంగు జాకెట్ పసుపు రంగు లంగా ధరించి ఉన్నది మృతురాల యొక్క వివరాలు తెలిసినవారు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.

ఎం.కృష్ణసాగర్ రెడ్డి
ఎస్సై గొల్లపల్లి.
సెల్.నెంబర్. 8712656826.
ఎ రాం నరసింహారెడ్డి.
సీఐ ధర్మపురి.
సెల్. నెంబర్. 8712656817

# సైబర్ నేరాల పైన అవగాహన సదస్సు నిర్వహించిన గొల్లపల్లి ఎస్ఐ ఎం. కృష్ణ సాగర్ రెడ్డి




తరంగాలు, నవంబర్ 6 గొల్లపల్లి ధర్మపురి ఆర్ సి) శ్రీరాములపల్లి గ్రామంలో సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరుగు పలు విధాల గురించి తెలియజేస్తూ, సైబర్ క్రైమ్ అయిన తర్వాత తీసుకోవాల్సిన తనకు జాగ్రత్తలను, సూచనలను తెలియజేశ-ారు. ఇటీవల కాలంలో క్రిప్టో కరెన్సీ, ఆన్లైన్ ట్రేడింగ్, డిజిటల్ అరెస్ట్, ఆన్లైన్ గేమింగ్, ఏపీకే ఫైల్స్ ఫేక్ ఇన్సూరెన్స్, పార్ట్ టైం జాబ్స్, డీప్ ఫేక్ ఫొటోస్ అంటూ పలు విధాలుగా జరిగే సైబర్ నేరాల గురించి వివరిస్తూ తగిన జాగ్రత్తలు మరియు సూచనలు తెలియజేశారు. ఒకవేళ సైబర్ నేరం జరిగినట్లయితే 1930 కు ఫోన్ చేసి గాని లో గాని పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు ఇట్టి అవగాహన సదస్సు కు శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన సుమారు 40 మంది గ్రామస్తులు మరియు పోలీస్ సిబ్బంది హాజరైనారు

గొల్లపల్లి ఎస్ఐ
ఎం కృష్ణ సాగర్ రెడ్డి

# రాష్ట్ర స్థాయిలో సైక్లింగ్ ఛాంపియన్‌షిప్

## - విద్యార్థుల ప్రతిభకు ఉపాధ్యాయుల ప్రశంసల వెల్లువ




టేకుమట్ల, తరంగాలు, నవంబర్ 6 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల (పిఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ టేకుమట్ల) విద్యార్థులు రాష్ట్ర స్థాయి సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌తో పాటు, భూపాలపల్లి లో జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. విద్యార్థులు క్రీడల్లో చూపిన చురుకుదనం, కృషి, క్రీడాస్ఫూర్తి పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదిరాల సుధాకర్, పిడి చాగంటి ఆనంద్, పాఠశాల ఉ పాధ్యాయులు అందరూ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలలో విద్యార్థులు పాల్గొనడం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# 'పెద్ది' ఫస్ట్ సింగిల్.. బీడీ తాగుతూ రామ్‌చరణ్ కొత్త హుక్ స్టెప్ అదుర్స్




మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' పాటను రేపు ఉదయం 11:07 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన ఈ పాట హుక్ స్టెప్ ప్రోమో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పుడు రిలీజ్ చేసిన కొత్త పోస్టర్‌లో రామ్‌చరణ్ బీడీ తాగుతూ మరో పవర్‌ఫుల్ హుక్ స్టెప్ వేస్తున్నట్లు కనిపించడం సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. ఒకే పాటలో ఇన్ని హుక్ స్టెప్స్ ఉండటంతో అభిమానుల్లో క్యూరియాసిటీ పెరిగింది. ఈ పోస్టర్‌తో పాటపై మరింత హైప్ క్రియేట్ అయింది. రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోంది. ఇటీవలే శ్రీలంకలో వీరిద్దరిపై ఒక పాటతో పాటు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం విశేషం. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్‌తో పాటు జగపతిబాబు, దివ్యేందు శర్మ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# గురుశిష్యుల మధ్య ఇగో వార్.. ఆసక్తికరంగా 'కాంత' ట్రైలర్




మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పీరియడ్ డ్రామా 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై మొదటి నుంచి మంచి అంచనాలు న్నాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయడంతో ఆ అంచనాలు మరింత పెరిగాయి. "కాంత ప్రపంచం ఈరోజు ఆవిష్కృతమవుతోంది" అంటూ దుల్కర్ సల్మాన్ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతాలలో ట్రైలర్‌ను పంచుకున్నారు. విడుదలైన ట్రైలర్ సినిమాపై తీవ్రమైన ఆసక్తిని రేపుతోంది. కథ మొత్తం ఓ సూపర్‌స్టార్ టి.కె. మహాదేవన్ (దుల్కర్ సల్మాన్), అతడిని తీర్చిదిద్దిన గురువు, దర్శకుడు అయ్య (సముద్రఖని) మధ్య సాగే అహంకారాల పోరు చుట్టూ తిరుగుతుందని స్పష్టమవుతోంది. "నిన్ను హీరోగా నిర్మాతలు అంగీకరించేలా చేశాను" అని అయ్య చెప్పడంతో మహాదేవన్ ఆయన కాళ్లపై పడి కృతజ్ఞత చాటుకునే సన్నివేశంతో ట్రైలర్ మొదలవుతుంది. అయితే, ఓ పత్రికలో వచ్చిన వార్త, ఆ తర్వాత వచ్చే ఒక ఫోన్ కాల్ వీరిద్దరి మధ్య సంబంధాలను పూర్తిగా మార్చేస్తుంది. గురుశిష్యుల మధ్య అహంకారాలు తలెత్తుతాయి. తన గురువు అయ్యను పక్కనపెట్టి, మహాదేవన్ సినిమాను తన చేతుల్లోకి తీసుకుంటాడు. తాను సూచించిన క్లైమాక్స్‌తోనే సినిమా విడుదలవుతుందని తేల్చి చెబుతాడు. ఈ సూపర్‌స్టార్, దర్శకుడి మధ్య ఆధిపత్య పోరులో కథానాయిక (భాగ్యశ్రీ బోర్సే) నలిగిపోతుంది. ఒకవైపు దర్శకుడు చెప్పినట్టు నటిస్తానని ఆమె అయ్యకు మాట ఇస్తుంది, మరోవైపు సహనటుడు మహాదేవన్‌తో ప్రేమలో పడుతున్నట్టు కనిపిస్తుంది. ఈ ఉత్కంఠభరితడ్రామాలో ఏం జరిగిందనేదే 'కాంత' కథ. వాస్తవానికి ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 12న విడుదల చేయాలని భావించినా, కొన్ని కారణాల వల్ల వాయిదా వేశారు. ఇప్పుడు ఈ నెల 14న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. 1950ల నాటి మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ డ్రామా, ఆ కాలంలోని సంప్రదాయాలు, ఆధునికత మధ్య సంఘర్షణను కళ్లకు కట్టినట్టు చూపిస్తుందని చిత్రబృందం చెబుతోంది. స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ సొంత నిర్మాణ సంస్థ వేఫేరర్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి డాని సాంచెజ్ లోపాజ్ సినిమాటోగ్రఫీ అందించగా, జాను చంతర్ సంగీతం అందించారు.

# మళ్లీ దైవశక్తికీ .. దుష్టశక్తికి మధ్య ఫైట్!

ఈ మధ్య కాలంలో అతీంద్రియ శక్తులకు సంబంధించిన కథలు తెరపైకి వస్తున్నాయి. కథ ఏదైనా అది ఎక్కడో ఒక చోట దైవశక్తితో .. దుష్టశక్తితో ముడిపడి కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలో జరిగే ఈ కథలకు, పురాణ సంబంధమైన సంఘటనలు తోడవుతున్నాయి. ఈ నేపథ్యంలో తెరపై చోటుచేసుకునే వీఎఫ్ ఎక్స్ ను ఆడియన్స్ ఒక రేంజ్ లో ఎంజాయ్ చేస్తున్నారు. ఈ తరహా కంటెంట్ తోనే ఇప్పుడు చాలా ప్రాజెక్టులు సెట్స్ పై ఉ న్నాయి. వాటిలో ఒకటైన 'జటాధర' రేపు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సుధీర్ బాబు హీరోగా రూపొందిన ఈ సినిమాకి. వెంకటేశ్ కల్యాణ్ - అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. టైటిల్ తోనే అందరిలో ఆసక్తిని రేకెత్తించిన సినిమా ఇది. అలాగే సుధీర్ బాబు లుక్ కూడా మంచి మార్కులను కొట్టేసింది. ఈ నేపథ్యంలో వదిలిన టైటిల్ .. కంటెంట్ పై కుతూహలాన్ని పెంచింది. ఇక చాలాకాలం తరువాత శిల్పా శిరోద్కర్ ఈ సినిమాలో ఒక ముఖ్యమైన పాత్రను చేయడం, ధన పిశాచిగా సోనాక్షి సిన్హా కనిపించడం ప్రత్యేకతను సంతరించుకుంది. లంకెల బిందెలు .. వాటికి కాపలాగా ధనపిశాచి ఉండటం, ఆ ధనం జోలికి అది ఎవరినీ రానీయకపోవడం వంటి జానపద కథలు మనం చిన్నప్పుడు చదువుకున్నాం. అలాంటి ఒక జానపద కథకి పురాణ సంబంధమైన నేపథ్యాన్ని జోడించి అల్లుకున్న కథ ఇది. అటు దుష్టశక్తికి .. ఇటు దైవశక్తికి మధ్య కథానాయకుడి సాహసాలు హైలైట్ గా నిలవనున్నాయి. ఈ సినిమాతో సుధీర్ బాబు హిట్ కొడతాడేమో చూడాలి మరి.




# అందుకే హైపర్ ఆదిని న సినిమాలో తీసుకోలేదు : అదిరే అభి





అభినయ కృష్ణ అంటే ఎవరికీ పెద్దగా తెలియదు .. 'అదిరే అభి' అనగానే వెంటనే గుర్తుపట్టేస్తారు. అందుకు కారణం ఆయన ఆ పేరుతో 'జబర్దస్త్' కామెడీ షో ద్వారా పాప్యులర్ కావడమే. 'అభి' చాలామందికి నటుడిగా మాత్రమే తెలుసు. ఆయనకి రచన పట్ల .. దర్శకత్వం పట్ల కూడా మంచి అవగాహన .. అనుభవం ఉన్నాయి. అందువలన దర్శకుడిగా ఆయన 'చిరంజీవ' అనే ఒక సినిమాను రూపొందించాడు. రాజ్ తరుణ్ – కుషిత జంటగా అభి రూపొందించిన ఈ సినిమా, ఈ నెల 7వ తేదీన 'ఆహా'లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ లో 'అభి' బిజీగా ఉన్నాడు. తాజాగా ఆయన ఒక యూ ట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, అనేక విషయాలను ప్రస్తావించాడు." ఈ సినిమాలో హైపర్ ఆదిని తీసుకోకపోవడం గురించే అంతా అడుగుతున్నారు. నిజానికి నేను అడిగితే అతను చిన్న సీన్ అయినా చేస్తాడు. కానీ ఆదితో అంత చిన్న సీన్స్ చేయించాలని నేను అనుకోవడం లేదు" అని అన్నాడు. "నేను దర్శకుడిగా ఒక ప్రాజెక్టును సెట్ చేసుకుంటున్నప్పుడు, ఒక ప్రొడక్షన్ హౌస్ దగ్గర అది ఆగిపోయింది. ఆ ప్రొడక్షన్ వాళ్లకి ఆది బాగా పరిచయం. అతనితో ఒక మాట చెప్పిస్తే అయిపోతుందని కొంతమంది నాకు చెప్పారు కూడా. కానీ నేను హైపర్ ఆదిని అడగలేదు. ఎందుకంటే మా మధ్య స్నేహాన్ని అడ్డుపెట్టుకుని ఆయనను ఇబ్బంది పెట్టదలచుకోలేదు. అంతకుమించి ఇందులో ఏమీ లేదు" అని సమాధానమిచ్చాడు.

# చాలా గ్యాప్ తర్వాత సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్న రోజా



ఒకప్పుడు వెండితెరను ఏలిన స్టార్ హీరోయిన్, మాజీ మంత్రి రోజా మళ్లీ ఇండస్ట్రీలో సందడి చేయబోతున్నారు. ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాత రాజకీయాలకు తాత్కాలికంగా దూరమైన ఆమె, తన సినీ కెరీర్‌పై దృష్టి సారించారు. సుదీర్ఘ విరామం తర్వాత ఓ తమిళ చిత్రంతో ఆమె గ్రాండ్‌గా రీ–ఎంట్రీ ఇవ్వబోతున్నారు. ఈ వార్తతో ఆమె అభిమానులు సంతోషంలో మునిగిపోయారు. తమిళ నిర్మాణ సంస్థ సత్యజ్యోతి ఫిలిమ్స్ నిర్మిస్తున్న 'లెనిన్ పాండ్యన్' చిత్రంలో రోజా ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. డి.డి. బాలచంద్రన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. రోజా రీ–ఎంట్రీని ప్రకటిస్తూ ఆమె స్నేహితురాలు, నటి ఖుష్బూ ఓ ప్రత్యేక వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేశారు. 90ల నాటి రోజా హిట్ సినిమాల్లోని క్లిప్స్‌తో పాటు, కొత్త సినిమాలోని ఆమె లుక్‌ను ఈ వీడియోలో చూపించారు. "90's క్వీన్ ఈజ్ బ్యాక్" అనే ట్యాగ్‌లైన్‌తో విడుదలైన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో రోజా డీ–గ్లామరస్ పాత్రలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. వయసు పైబడిన, విషాదంలో ఉన్న మహిళగా ఆమె లుక్ ఆకట్టుకుంటోంది. ఈ పాత్రతో ఆమె నటిగా మరోసారి తన సత్తా చాటబోతున్నారని అభిమానులు అంచనా వేస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**